నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం డిసెంబర్ 07, 2023 www.navatelangana.com

ప్రజా జీవితంలో చీకటి రోజులు తొలగి వెలుగు నింపే రోజులు : యెన్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజా జీవితంలో చీకటి రోజులు తొలగిపోయి వెలుగులు నింపే రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్ లో పాల్గొని మాట్లాడినారు. ప్రజా జీవితంలో చీకటి రోజులు తొలగిపోయాయన్నారు. ఇక వెలుగు నింపే రోజులు వస్తున్నాయన్నారు.మహబూబ్ నగర్ ప్రజానీకం నా జీవితంలో మరిచిపోలేని మెజారిటీతో నాకు అఖండ విజయం అందించారని గుర్తుచేశారు. అందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. మహబూబ్ నగర్ లో ఉండే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇక నుంచి నియోజకవర్గ ప్రజల క్యాంపు కార్యాలయం అని, ప్రజలకు ఏ ఆపద ఎదురైనా స్వయంగా నన్ను సంప్రదించండి, ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు అని ఆయన చెప్పారు. ఇక నుంచి దౌర్జన్యాలకు, దోపిడి లకు గూండాయిజానికి మహబూబ్ నగర్ నియోజకవర్గం లో చోటు లేదు అని ఆయన చెప్పారు. నియోజకవర్గ ప్రజలంతా ఒక కుటుంబంగా కలిసి మెలిసి జీవిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గం లోని మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అభివృద్ధి కి అందరం కలిసి బాటలు వేద్దాం అని, ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొంటూ ముందుకు పోదాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరాజ్ ఖాద్రీ, మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత, మాజీ జిల్లా యువజన అధ్యక్షుడు యం ప్రవీణ్ కుమార్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనువాద కుట్రలను తిప్పికొట్టాలి

- ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సామాజిక న్యాయాన్ని సమాధి చేసేందుకు మనువాదులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ కోరారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాతపాలమూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి , వర్ధంతి లను మాత్రమే నిర్వహిస్తూ ఆయన ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. కుల వివక్ష అంతానికి,సాంఘీక సమానత్వానికి అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. కుల, మత, ప్రాంత,పేద , ధనిక తేడా లేకుండా అందరికీ సమానంగా ఆయనఓటు హక్కు కలిపించారని గుర్తుచేశారు. ప్రపంచ మేధావుల్లో ఒకరైనా అంబేద్కర్ ను ఒక వర్గానికే పరిమితం చేయడం సరికాదన్నారు.మనువాద భావజాలం పెరుగుతున్న నేటి సమయంలో దళితులుదానికి వ్యతిరేఖంగా పోరాటం చేయాలని కోరారు. అనంతరం అంతరం కాలనీలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ అధ్యక్షుడు ఏ సత్యం, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వేణు గోపాల్, నాయకులు శంకర్, లక్ష్మణ్, శేఖర్,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో కొల్లాపూర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - కొల్లాపూర్



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని గురుకుల విద్యార్థులు నవంబర్ 26న జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటు లింగాల్లో జరిగింది. అందులో భాగంగా సింధు, ఐశ్వర్య రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు నిజా మాబాదు జిల్లా బుస్సా పూర్లో 70వ రాష్ట్రస్థాయి జరగనున్నది. దీనికి సహకరించిన ప్రిన్సిపల్ జోష్న,పీ ఈటీ భారతి ఉపా ధ్యాయుల బృందం,తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది.

జిల్లా స్థాయి క్రీడా పోటీకి ఎంపిక

నవతెలంగాణ- కొల్లాపూర్



67వ జిల్లాస్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు మహబూబ్నగర్లో జరుగు తున్నాయి. బాల బాలికలకు అందులో కొల్లాపూర్ గురుకుల విద్యార్థి 800 మీటర్లు మొదటి స్థానం పొందింది. బుధవారం హనుమ కొండలో స్టేట్మెంట్‌కి సెలెక్ట్ కావడం జరిగింది. ప్రిన్సిపాల్ జ్యోత్స్న ,తల్లి దండ్రుల, అథ్లెటిక్స్ పరశురాములు కోచ్ పీఈటి భారతి ప్రోత్సాహంతో ఎన్నికైనట్లు వారు తెలిపారు.అదేవిధంగా భవిష్యత్తులో కొల్లా పూర్ గురుకుల పాఠశాల నుండి అట్నేటిక్స్‌లో ఇంకా విద్యార్థులు పాల్గొని విజయ అవకాశాలు పుచ్చుకునేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపల్ జోత్స్న పిఈటి భారతి తెలిపారు.

నూతన సీపీఐ ఎమ్మెల్యేను సన్మానం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

2023 ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా గెలిచిన కోతగూడ సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావును మండల పరిధిలోని కల్వకుల్ గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు మరియు సిపిఐ గ్రామ శాఖ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చానిచ్చి అభినందించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యేసయ్య, కార్యక్రమంలో కోల యేసయ్య, పెబ్బేటి విజయుడు, ఎంలక్ష్మీనారాయణ ,చింతపల్లి కురుమయ్య, కడతాల ప్రకాష్, పూజారి శేఖర్, జనంపల్లి సాములు, చండీ రామస్వామి ,సంఘం కృష్ణ, గువ్వల రాముడు ,సీపీటీ అంజి ,పెబ్బేటి యాట్ సెట్ హుస్సేన్లు పాల్గొన్నారు.



బాబ్రీ మజీద్ ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బాబ్రీ మజీద్ కూల్చివేతలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని అధి కారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ బాబ్రీ మజీద్ కూల్చివేతలో ఎంతటి వారు ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కూల్చివేత సమయంలో ఎన్నో దుర్ఘటనలు జరిగాయని, వేలాదిమంది ముస్లింల ఆస్తులను ధ్వంసం చేశారని తెలిపారు. ఆస్తులను కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని ఈ వినతి పత్రం ద్వారా రాష్ట్రపతిని కోరినట్లు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్యక్రమంలో కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కన్వీనర్ మోసీన్ ఖాన్, నాయకులు అబ్దుల్ హాదీ, జాకీర్ అడ్వకేట్, బాబర్ షేక్, తఖీ హుస్సేన్, అహ్మద్ సన, సమద్ ఖాన్, రహీం, షేక్ అబ్దుల్లా, సాదతుల్లా హుస్సేని, హాఫీజ్ ఇద్రిస్, సజ్జు, ఇలియాజ్, మహబూబ్, ఇమ్రాన్ షరీఫ్, రియాజుద్దీన్ ఉన్నారు.

గద్వాల రాజకీయాలు

రసవత్తరం

- బంగ్లా రాజకీయాలకు దర్పణం గద్వాల
- కృష్ణమోహన్ రెడ్డి గెలుపు కోసం పోటీ నుండి తప్పుకున్న వైనం
- సరిత గెలుపుకు సొంత సామాజిక వర్గమే పోటీ
- అలంపూర్‌కు సోకిన బంగ్లా రాజకీయాలు

బంగ్లా రాజకీయాలకు దర్పణంగా గద్వాల నియోజకవర్గం నిలిచింది. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్న సమయంలోను గద్వాలలో అధికార పార్టీ గెలిచిందంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని పలు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పై ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఉంది. అయినా అతనే విజయం సాధించాడు. అక్కడ జరిగిన రాజకీయ పరిస్థితులు పరిశీలిస్తే బంగ్లా రాజకీయాలను ప్రతిబింస్తోంది. అల్లుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపు కోసమే డీకే అరుణ బరిలో లేకుండా ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే అలంపూర్లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఓడిపోవడానికి ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి పావులు కలిపారనే విమర్శలున్నాయి.



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తుంగభద్ర కృష్ణానది మధ్యలో ఉన్న నడిగడ్డ ప్రాంతాలైన అలంపూర్ గద్వాల రాజకీయాలు రసవతరంగా మారాయి. ప్రధానంగా గద్వాల రాజకీయ పరిస్థితులు ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు భిన్నంగా ఉంటాయి. మొదటి నుండి ఇక్కడ బంగ్లా రాజకీయాలు నడుస్తుంటాయని ప్రచారం ఉంది. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిలబడి గెలిచారు. ఇతనికి పోటీగా బీసీ, సామాజిక వర్గానికి చెందిన సరిత తిరుపతయ్య నిలబడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం అధికార పార్టీకి వ్యతిరేకంగా గాలివీస్తుంటే గద్వాలలో మాత్రం బీఆర్ఎస్ కు అనుకూల వాతావరణం ఉంది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాజీ మంత్రి డీకే అరుణకు అల్లుడు వరస అవుతాడు. గత సంవత్సరం నుంచి డీకే అరుణ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ నుంచి బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. డీకే అరుణ బరిలో ఉంటే అల్లుడు కృష్ణమోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయం అనే ప్రచారం జరిగింది. దీంతో బీసీ నినాదాన్ని ముందుకు తెచ్చి గద్వాల నియోజకవర్గం నుండి బీసీ అభ్యర్థికే అవకాశం ఇస్తామని ఆమే ప్రకటించింది. ఆమె బరిలో నుండి తప్పుకుంటే కార్యకర్తలు నాయకులంతా కృష్ణమోహన్ రెడ్డి వైపు వెళ్లారు. అందుకే మాజీ మంత్రి కోటి నుండి తప్పుకున్నారు అనే విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితి ఇలా ఉంటే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సరితా తిరుపతయ్య పరిస్థితి మరోలా ఉంది. సరిత తిరుపతయ్య గొల్ల కురుమ సామాజిక వర్గానికి చెందినామే. బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉండేది. అయితే సరిత తిరుపతయ్యకు పోటీగా అదే సామాజిక వర్గానికి చెందిన రంజిత్ కుమార్ ఫార్వర్డ్ బ్లాక్ నుండి పోటీ చేశారు. అతిపెద్ద సామాజిక వర్గమైన కురుమలు రెండుగా చీలిపోయారు. దీంతో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపు అయింది. రంజిత్ కుమార్ ను కావాలనే నిలబెట్టారనే విమర్శలు వస్తున్నాయి. అలంపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సంపత్ కుమార్ ఓడిపోవడానికి కారణం చల్లా వెంకటరామిరెడ్డి. అలంపూర్ జనరల్ ఉన్నప్పుడు ఆయన పోటు తీసి గెలిచారు. ఇప్పుడు అలం పూర్ ఎస్సీ కావడంతో అక్కడి నుంచి బీఆర్ఎస్ తరపున విజయుడుని బరిలో నిలిపాడు. తన శక్తినంత ఉపయోగించి అలంపూర్లో చెల్లా వెంక్రటాంరెడ్డి విజయుడు గెలిపించాడు. విజయుడు లేకుంటే మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ విజయం సునాయాసం అని చెప్పవచ్చు.



శ్రీ బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి
శాసనసభ్యులు - గద్వాల

అంబేద్కర్ ఆశలను కొనసాగించాలి



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా దళిత బహుజన నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సత్యం, జంబులయ్య, నాగన్న మాట్లాడుతూ అట్టడుగు జాతుల్లో పుట్టి ఎన్ని అవమానాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివిన గొప్ప మహనీయుడని అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదయ్య, అనంతరెడ్డిపాల్గొన్నారు



మిడ్జిల్ : అణగారిన వర్గాల ప్రజల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తూ పేద ప్రజలకు హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను దళిత బహుజన లందరూ కొనసాగించాలని ఎంపీపీ బరిగల సుదర్శన్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాలయ్య, దేవయ్య బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, నాయకులు రాజేశ్వర్, వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్ డైరెక్టర్ భీమయ్య ,సైదులు వెంకటయ్య,రవీంద్ర,సురేష్, నర్సింహా, వెంకటేష్ పాల్గొన్నారు.

రేవంత్ కు సీఎం పదవి అభినందనీయం..



నవతెలంగాణ - ఊరుకొండ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనుముల రేవంత్ రెడ్డికి సీఎం పదవిని కట్టబెట్టడం అభినందనీయమని.. అతి తక్కువ కాలంలోనే 2006లో ఉమ్మడి మిడ్జిల్ మండలం నుండి జెడ్పిటిసిగా రాజకీయ ప్రస్థానం కొనసాగించిన రేవంత్ రెడ్డి 2023 లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులు కావడం సింహానికే సింహాసనం ఇచ్చినట్లుగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిప్రాయపడ్డారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయంగా మొట్టమొదటిసారిగా మహబూబ్నగర్ జిల్లా ఉమ్మడి మిడ్జిల్ మండలం నుండి రాజకీయ ప్రస్థానం కొనసాగించిన ఆయనకు పాలమూరు గడ్డపై అమితమైన ప్రేమ ఉంటుందని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డిని ఎంపిక చేయడం గర్వించదగిన విషయమని.. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నియామకం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్య నేతలకు, కాంగ్రెస్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ, రమేష్ నాయక్, వెంకటయ్య గౌడ్, శ్రీనివాసులు, గోపీనాయక్, సమ్మి, జంగయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి 50 కిలోల బియ్యం అందజేత



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన దొబ్బల అంజయ్య కూతురు దొబ్బల అఖిల పెళ్ళికి బుధవారం ఎంపిటిసి మోతిలాల్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దొబ్బల వెంకట య్య ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అఖిల పెళ్ళి కి తన వంతుగా సహకారం అందిస్తున్నామని ఎంపీటీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల చరిత్రలోనే ఇది గొప్ప విజయం

జడ్చర్ల జననేత జనంపల్లి అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ- బాలానగర్



జడ్చర్ల నియోజకవర్గం నుండి ఇప్పటివరకు క్యాబినెట్ మంత్రిగా ఎవరు కొనసాగలేదు. నేడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యేగా ఈనెల కథ నెల 30వ తేదీన గెలుపొందారు. ఆయనకు క్యాబినెట్లు హెూదాతో మంత్రి పదవి కేటాయిం చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. జనంపల్లి అనిరుధ్ రెడ్డి మంత్రి పదవి రావాలని నియో జకవర్గం ఎదురుచూస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో గురువారం కొత్తగా కొలువుతీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా నియమించే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలుస్తోంది. పట్టువదల వదలని విక్రమార్కుడిలా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూనే అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రజల్లో సముచిత స్థానం సంపా దించాడు. నవంబర్ 2023 లో జరిగిన ఎన్నికల్లో పదిహేను వేళకు పైగా మెజారిటీ తో ఘన విజయం సాధించాడు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనిరుధ్ రెడ్డి కి మంత్రి పదవి కేటాయి ంచాలని జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తున్న క్యాబినెట్ లో అనిరుధ్ రెడ్డి కి మంత్రి పదవి కేటాయిస్తే నియోజకవర్గాన్నే కాకుండా మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా అభివృద్ధికి బాటలు వేస్తుడని జడ్చర్ల ప్రజలు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం తరపున స్వర్గీయ ఎర్ర సత్యం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు ఆయన మృతి కారణంగా భయాన్ని కలలో ఆయన సోదరుడు ఎర్రశేఖర్ గెలుపొందారు తర్వాత తెలంగాణ నుండి చెరకుల లక్ష్మారెడ్డి గెలుపొందారు తాను రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపొందారు మళ్ళి తెలంగాణ నిదాన లక్ష్మారెడ్డి గెలుపొందారు 2023 నవంబర్ 30వ తేదీన సాధారణ ఎన్నికలలో జనంపల్లి అనువర్తరెడ్డి జయకేతనం ఎగురవేశారు దీంతో అనిరుధ్ రెడ్డికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం మారిన వేళ పోలీస్ శాఖలో కలవరం



-ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన అధికారులకు బదిలీ తప్పదు

నవ తెలంగాణ -కల్వకుర్తి



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వేల పోలీస్ శాఖలో కలవరం మొదలైంది. గత తొమ్మిది సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన పోలీస్ అధికారులను వారి సొంత నియోజకవర్గాలకు బదిలీ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పోలీస్ శాఖలో 90 శాతానికి పైగా అధికారులు ఎమ్మెల్యేలు, మంత్రులకు అనుకూలంగా వ్యవహరించాలని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో వారు ఆందోళన బదిలీకి సిద్ధమవుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ఆయన సామాజిక వర్గానికి చెందిన ఎస్సైలు సీఐలను నియోజకవర్గానికి బదిలీ చేయించుకున్నారు. అప్పట్లో కల్వకుర్తి సీఐగా ఉన్న సురేందర్ రెడ్డి పదవీకాలం పూర్తి కాకున్న ఆయనను బలవంతంగా బదిలీ చేయించి ఆయన స్థానంలో జైపాల్ యాదవ్ సామాజిక వర్గానికి చెందిన సైదులు యాదవ్ అనే వ్యక్తిని సీఐగా నియమించుకున్నారు. సురేందర్ రెడ్డి ఇక్కడ కేవలం 13 నెలలు మాత్రమే విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం జైపాల్ యాదవ్ సిఫార్సు పై నియోజకవర్గంలో పనిచేస్తున్న సిఐ లు ఎస్సైలు బదిలీ కాక తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. నియోజవర్గంలో 2018 నుంచి 23 వరకు పనిచేసిన పలువురు పోలీస్ సిబ్బంది కేవలం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ కు సామాన్య వ్యక్తి న్యాయం కోసం వచ్చే పరిస్థితులు కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గతంలో ఉన్న పోలీస్ అధికారులకు బదిలీ తప్పదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

క్షేత్రస్థాయిలో వ్యవసాయ విద్య అభ్యసన, శిక్షణ



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న వ్యవసాయ విద్యార్థులు హైదరాబాద్‌లోని మల్లా రెడ్డి యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ విద్యార్థులు గ్రామ జీవితం, వ్యవసాయం యొక్క భౌతిక, సామాజిక అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించడానికి పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (%లాక్ష్మారా%) నిర్వహించారు. %లాక్ష్మారా% వారి అవసరాలు, ప్రాధాన్యతలను గుర్తించడానికి, అలాగే వారికి అందుబాటులో ఉన్న వనరులను అంచనా వేయడానికి స్థానిక రైతుల నుండి సమాచారాన్ని సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు సమూహ చర్చలు మరియు మ్యాపింగ్ వ్యాయామంతో సహా రైతులతో కలిసి వ్యవసాయ శిక్షణ పద్ధతులను అధ్యయనం చేశారు. అంతేకాకుండా వ్యవసాయంలో నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆంజనేయులు, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారి, రైతులు మరియు వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆల ఆత్మీయుడే కానీ నయవంచకులెవరూ..?

- నాయకుల బేదాభిప్రాయాలతోనే మోసమా..
- కనికరం లేకుండా కాటేశారంటున్న కార్యకర్తలు

నవతెలంగాణ- మదనాపురం



బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రజలం దరికీ ఆత్మీయులే కానీ ఆయన గెలుపులో సహకరించకుండా అసలైన నయవంచక నాయకు లు కొందరు ఉన్నారంటూ ఆ పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడు తున్నారు.ఏ పార్టీ ఎమ్మెల్యే తిరగనంతగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ అందరికి సహకారాలు అందించిన గొప్ప వ్యక్తికి మొన్న జరిగిన ఎన్నికల్లో మెండుగా ఆశీర్వాదాలు ఉన్నప్పటికీ...నాయకుల వ్యవహారమే ప్రధాన కారణమంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.స్వంత మండలంతో పాటు కొత్తకోట,మదనాపురం మండలాల్లో తక్కువ ఓట్లు రావడంపై ఆల ఆరాటపడుతున్నట్లు ఉందంటున్నారు.ప్రజల్లో వేవ్ వచ్చినప్పటికీ కూడా దేవరకద్ర నియోజకవర్గంలో ఎన్నికల ముందు వరకు ఆల గెలుపే అసలు అంటూ గట్టిగా నమ్మిన వారికి నమ్మకాలు వమ్ము అయ్యాయంటున్నారు.మండలాల్లో నాయకులకు బేదాభిప్రాయాలు ఉంటే వారి బరువునంత ఆల వెంకటేశ్వర్ రెడ్డిపై రుద్ది సాధించుకున్నట్లు అనిపిస్తుందని సూచిస్తున్నారు.ప్రజల్లో నమ్మకమున్న ఆల గెలుపు విధానం పట్ల కనికరం లేకుండా కొందరు ఇతర పార్టీల వారికి సహకరిస్తూ ఓట్లు పెరగకుండా కాటేశారంటు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాంటి నాయకులు ఆల ఓటమికి అహర్నిశలు కష్టపడ్డారు కానీ,,రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో తమ పాత్రను ఏ విదంగా పోషించుకుంటారోనని..ఒకరికి నమ్మక ద్రోహం చేసిన వారి పట్ల కూడా ప్రజలు తమదైన శైలిలో తీర్పు చెప్పకపోతారా అని ఆరోపిస్తున్నారు.

పెబ్బేరులో రైతు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ -పెబ్బేరు

ఔత్సాహిక రైతులకి తోడ్పాటు అందించేందుకు నాబార్డ్ సహకారంతో రైతునేస్తం ఫౌండేషన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వై. వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7న గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒక రోజు అవగాహన కార్యక్రమం వనపర్తి జిల్లా పెబ్బేరు గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, సాగు నిపుణుల ఆధ్వర్యంలో జరుగుతుంది అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సహజ విధానంలో వివిధ రకాల ధాన్యాల పంటలు పండ్ల తోటలు, కూరగాయల సాగుపై అవగాహన కల్పిస్తారు. సమగ్ర సేద్యంలో ఆవులు, కోళ్ళు, గొర్రెలు, మేకల పెంపకంపై పూర్తి వివరాలను రైతులకి తెలియజేస్తారు. వ్యవసాయ భూముల్లో భూసారం పెంపు, పండించిన పంటలకు రైతు స్థాయిలోనే విలువ జోడించే పద్ధతులను నిపుణులు వివరిస్తారు అన్నారు.కార్యక్రమంలో పాల్గొనే రైతులకి మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ఈ ఒక రోజు అవగాహన కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే ముందుగా పేర్లు నమోదు చేసుకున్న 60 మందికి మాత్రమే ప్రవేశం.

స్థానిక సమరానికి అధికారుల ఏర్పాటు

-జనవరి 30 నాటికి సర్పంచ్ ల పదవీకాలం ముగియనుంది



నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి మూడు రోజులు గడపకముందే ఎన్నికల అధికారులు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవు తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానిక సమరానికి సిద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను వెంటనే ఖరారు చేయాలంటూ ఎన్నికల సంఘం అధికారులు మండల పరిషత్ అధికారులకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ చివరి నాటికి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అయితే ఫిబ్రవరి, లేదంటే మార్చి లో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉంది. 2019 జనవరిలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహి ంచారు. గ్రామ పంచాయతీల పాలక వర్గాలకు ఐదు సంవత్సరాలు పూర్తి కావడంతో వెంటనే ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాటు చేస్తున్నారు

.చిరుధాన్యాల వంటలపై అవగాహన

నవ తెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల పాలెం ఆధ్వర్యంలో ప్రపంచ చిరు ధాన్యాల సంవత్సరం 2023 సంద ర్భంగా కళాశాల విద్యార్థులకు చిరు ధాన్యాలతో చేసే వంటకాల పోటీల నిర్వహించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు అన్ని సంవత్స రాల విద్యార్థులు ఉత్సాహంగా పోటీలో పాల్గొని వీటితోపాటు చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను వండి భోజనం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో డాక్టర్ బి పుష్పలత అసిస్టెంట్ అగ్రికల్చర్ పాలెం ప్రొఫెసర్ కడ సిద్ధప్ప చరణ్ తేజ ఎస్ సుమలత శ్రీరామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆడబిడ్డ వివాహానికి మేఘారెడ్డి ఆర్థిక సహాయం



పెద్దమందడి; పెద్దమందడి మండల కేంద్రంలోని అనూష అనే నిరుపేద అమ్మాయికి వివాహ సహాయార్థం వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి బుధవారం 20 వేల రూపాయలను ఆర్థిక సహాయం పెద్దమందడి సర్పంచ్ గ్రామ నాయకుల చేతులమీదుగా అందించారు.అనంతరం పెద్దమందడి గ్రామానికి చెందిన కొండన్న పెళ్లి ఖర్చుల నిమిత్తం 10116 రూపాయలను అనూష కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా వధువు కుటుంబ సభ్యులు మెగారెడ్డి,కొండన్న లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి,నరేష్,కర్రే వెంకటన్న, మన్యం, రాఘవేందర్,రామాంజ నేయులు,జబార్,రాజశేఖర్,ఉషన్న,ఆమెస్ జావేద్ హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



నవతెలంగాణ - మదనాపురం

భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రజాస్వామ్యానికి దిక్సూచి లాంటి గొప్ప వ్యక్తి అని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు జగదీష్ అన్నారు.67వ వర్ధంతి సందర్భంగా మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అందరికి సమాన హక్కులను కల్పించాలని రాజ్యాంగంలో పొందుపరచిన అంబేద్కర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉన్నారని కొనియాడారు.సమసమాజ నిర్మాణంలో ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి సైతం బాబా సాహెబ్ ను సింబల్ ఆఫ్ నాలెడ్జిగా గుర్తించారని సూచించారు.అందరం ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వేమన్న, ఆవుల రాఘవేంద్ర,కోటేశ్వర్,నాగేందర్,చిన్న,సుక్క రవి,రామకృష్ణ,రాజు, హాసన్,శివ రాములు, యువకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఆత్మకూరు;



ఆత్మకూరు పట్టణంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఆశయాలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమములో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ,అంబేద్కర్ సంఘ నాయకులు కిషోర్, కర్రి శ్రీను, దండు శ్రీనివాసులు, బోరెళ్ళి రాము, మాసన్న, గాలి పంపు శ్రీనివాసులు ,కాంగ్రెస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా, రవీందర్ , షబ్బీర్,మరియు వివిధ గ్రామాలలో మూలమల్ల, పిన్నెంచర్ల, ఆరేపల్లి, గ్రామాలలో కూడా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి





నవతెలంగాణ-కందుకూరు

ప్రతి ఒక్కరూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రాంచందర్ అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా కందుకూరు మండలం లోని నేదునూరు, దెబ్బడగూడ, రాచులూరు, బాచుపల్లి, దాసర్లపల్లి, ఆకుల మైలారం, మాదాపూర్, తిమ్మాపూర్, కొత్తూరు, కందుకూరు చౌరస్తా, కొత్తగూడ, పులిమామిడి, పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలంటే ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్ర గురించి తెలుసు కోవాలని సూచించారు. విద్యావంతులుగా ఎదిగి ముందుకు సాగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఆర్. చందు, సభ్యులు ఎ.కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు, అంకగండ్ల కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, శేరిగా రాములు, గోపని ప్రశాంత్, గాదె సత్తయ్య, గాదె కుమార్, చెవులపల్లి కృష్ణ, మండల శ్రీశైలం, వీరస్వామి, రమేష్, ఢిల్లీ శ్రీధర్, రాయి కంటి శేఖర్, గాదె బాలరాజు, గాదే చెన్నయ్య గడ్డం రమేష్, ప్రసాద్, గులివి జైపాల్, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

-శేరిలింగంపల్లి : భారతదేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆదర్శమనీ, యావత్ భారత దేశం మరువలేని వ్యక్తిగా అంబేద్కర్ చెరగని ముద్రగా నిలిచారని బీజేపీ నేత గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం నడిగడ్డ తండాలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు.







-షాబాద్ : భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించి, ఆయన అడుగుజాడల్లో అందరం నడుద్దామని నాగర్‌గూడ సర్పంచ్ ఈదుల కృష్ణగౌడ్, కురుమ సంఘం మండల అధ్య క్షుడు మద్దూర్ పాండు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం షాబాద్ మండలంలోని నాగల్గూడ, తాళ్లపల్లి, షాబాద్ ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళ్లు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంబేద్కర్ భావితరాలకు ఆదర్శమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడిచి నవసమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావా లని కోరారు. కుల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి ఎనలేనిదనీ, కులమతాలకతీతంగా సమాజాన్ని రూపుదిద్దే విధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయూబ్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, పెంటయ్య వెంకటస్వామి, లింగం, సుధాకర్‌గౌడ్, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల : మండల పరిధిలోని ఆరుట్ల, మంచాల, జపాల్ గ్రామంలో బీఆర్ అంబేద్కర్ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, మంచాల ఎంపీటీసీ ఎడమ నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు హరికిషన్‌రెడ్డి, అనంగల్ల యాదయ్య, నాయకులు, మార సురేష్, ఓరుగంటి మహేష్‌గౌడ్ కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు.

శంకర్‌పల్లి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో అంబేద్కర్ సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ శాంతికిషన్ సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, చిట్టెమ్మలు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి మహానుభావుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు అని గుర్తుచేశారు. ఆయన రాసిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్లు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డప్పు శ్రీను, వార్డు సభ్యులు శారద, కమలమ్మ, గోపాల్ నాయక్, సిహెచ్ కుమార్, సిహెచ్ రవి, అంబేద్కర్ సంఘం సభ్యులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





అచ్చంపేట బిఆర్ఎస్‌కు మరో ఎదురు దెబ్బ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుంభం గోపి (38) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసు కున్నది. అది తెలుసుకున్న కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజక వర్గం లోని ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 50 రోజులు తమ,తమ సొంత పనులు విడిచి పార్టీ కోసం పని చేశారని అభినందించారు. తక్కువ ఓట్లతో తాను ఓడిపోయిన నేపథ్యంలో ఎన్నికల్లో గెలుపోటములు సహజమేననీ, ఓడిపోయినంత మాత్రాన కృంగిపోయేది లేదన్నారు. కార్యకర్తలకు, నాయకులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు చేసేందుకు ముందుంటానని తెలిపారు. రాబోయే కాలంలో సర్పంచులను, ఎంపీటీసీలను గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గురువారం నగరంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి కార్యకర్తలూ, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, నియోజకవర్గ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఎసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి పాల్గొన్నారు.

పేదింటి వధువు పెండ్లికి ఆర్థిక సాయం

- ఎంఆర్‌ఆర్, వైఎస్ఆర్ మిత్ర మండలి సభ్యులు

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన గేరే స్వరూప కూతురు వివాహానికి ఎంఆర్‌ఆర్, వైఎస్ఆర్ మిత్ర మండలి సభ్యులు 50 కిలోల బియ్యంతో పాటు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పేద కుటుంబానికి ఎల్లవేళలా తాము అండగా ఉంటామని హామీనిచ్చారు. మరింత మంది దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్ కుమార్, నాయకులు కున్‌రెడ్డి అచ్చిరెడ్డి, కందుకూరి బాల్‌రాజ్, తాంద్ర మహేష్, జమ గుండాలు, మధు, చంద్రయ్య, గణేష్, జంగయ్య బండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
గురువారం డిసెంబర్ 07, 2023 www.navatelangana.com

ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ కందనూలు

ప్రజా తీర్పును గౌరవిస్తూ నాగర్ కర్నూల్ ప్రజలకు అన్నివేళల్లో అండగా ఉంటానని,ఎవరు కూడా అధైర్య పడవద్దని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు, బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు, నాగర్ కర్నూల్ ప్రజలకు ,పార్టీ కార్యకర్తలకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, తన ట్రస్ట్ ద్వారా చేపట్టిన సేవ కార్యక్రమాలకు అన్ని కొనసాగుతాయి అని తెలిపారు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని,అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి బైకనీ శ్రీనివాస్ యాదవ్ ,పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సోనియా, మల్లికార్జున కార్గేలకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరిక మేరకు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం శుభపరిణామని, ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, కోరికలకనుగుణంగా ముఖ్యమంత్రిగా శ్రీ రేవంత్‌రెడ్డిని అదిష్టానం ప్రకటించడం



చాలా సంతోషం కలిగించందని అన్నారు. ఈ శుభసందర్భంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎవరిని ఇబ్బంది పెట్టకుండా సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

రేవంత్ రెడ్డి సీఎం కావడం కల్వకుర్తి ప్రాంత అదృష్టం..

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి గా మన కల్వకుర్తి ప్రాంత వాసి ఏనుముల రేవంత్ రెడ్డి కావడం మన ప్రాంతం అదృష్టమని వైఎస్సార్ టిపి నాయకులు చీమర్ల అర్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కే సి ఆర్ గత పదేళ్ళలో చేసిన రజాకార్ల పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పడటం శు



భసూచకమని ఆయన అన్నారు. ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు రేవంత్ రెడ్డి కి మద్దతు తెలిపారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ టిపి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసే విధంగా పార్టీ అధినేత షర్మిల ఆదేశించారని ఆయన అన్నారు. పార్టీ అధినేత్రి ఆదేశాలసారం కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం కృషి చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతో బడుగు బలహీన వర్గాల వర్గాల ప్రజలకు సంక్షేమ పాలనా అందుకుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అంబేద్కర్ గారి 67వ వర్ధంతినీ పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అచ్చంపేట అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతు కుల శ్రీశైలం ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని తనం అనే సామాజిక దురాచారాన్ని నిర్మూలిం చడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు దేశవ్యాప్తంగా దళితుల ఆర్థిక మరియు సామాజిక అభ్యున్నతికి కృషి చేశాడని అన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలోని ఏడుగురు సభ్యులలో ఆయన కూడా ఒకరు అని అన్నారు. ఆయన ఆశ సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, ఉప్పునుంతల ఎంపీపీ, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాపురం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపతయ్య ఏ. కాశన్న యాదవ్, దళిత సంఘం సీనియర్ నాయకులు జిలకర బాలేశ్వరయ్య, బిసముల ఆనంద్ అంతటి మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాసిం, పెబ్బేటి నిరంజన్, కుందా మల్లికార్జున్, స్థానిక నియోజకవర్గ నాయకులు మీసాల విజయ్ పాతుకుల శ్యామ్, మోతే పెంటయ్య, మోతే రాజు, మల్లయ్య వెంకటయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు కొంకి విజయ్, మీసాల ప్రభాకర్, మందారి పర్వతాలు, పి. పరమేశ్, వైఎస్ఆర్సిపి నాయకులు కొండూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ అండర్-17 బాలికల జట్టుకు సిఎన్ఆర్ విద్యార్థుల ఎంపిక



నవ తెలంగాణ- కందనూలు

జడ్చర్లలో జరిగిన ఉమ్మడి జిల్లా నుండి స్థానిక సీయన్ఆర్ పాఠశాల విద్యార్థినిలు .హరిణి,.ఇందు,.అక్షిత(9 వ తరగతి) అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ జట్టు కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ సిభాస్కర్ రావు, ప్రిన్సిపల్ నరసింహమూర్తి, పాఠశాల యాజమాన్యం ఫసియొద్దీన్, వెంకటేశ్వర్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,నరేష్, ఆనంద్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ -వంగూరు

దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మాలమహానాడు మండల అధ్యక్షుడు దొడ్డి విష్ణు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సందర్భంలో సంబరాలు నిర్వహించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన బీసీ కులస్తులు రాజకీయంగా ఎదుగుతూరనే దురుద్దేశంతో చెన్నయ్య తాలూకా ఉపాధ్యక్షులు , దొడ్డి దశరథం గ్రామ అధ్యక్షుడు వీరిపై ఈనుప రాడ్లతో మరియు కర్రలతో దాడి చేయడం జరిగిందనీ వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మాల మహానాడు సంఘం తరపున డిమాండ్ చేశారు . లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొడ్డి భగవంతు, సల్వాది అంతయ్య, సల్వాది నందు, మబ్బు



మల్లేష్, కృష్ణయ్య, మల్లేష్, జగన్, సురేష్, సాయిబాబు, సైదులు, శ్రీను,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుల కొంపముంచిన అతి విశ్వాసం

- ఆరు మండలాల్లో కాంగ్రెస్, ఒక్క మండలంలో బిజెపి
- అన్ని మండలాల్లో మూడో స్థానానికి పడిపోయిన జైపాల్ యాదవ్





నవ తెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘోర పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికలలో వారి అతి విశ్వాసమే కొంపముంచిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కల్వకుర్తి నియోజకవర్గంలో మొత్తం 7 మండలాలు ఉంటే 6 మండలాలలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదిక్యత ప్రదర్శించగా కేవలం ఒకే ఒక మండలంలో బిజెపి అభ్యర్థి ఆచారి ఆధిక్యంలో ఉన్నారు. అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ మాత్రం అన్ని మండలాలలో మూడో స్థానానికి పరిమితం కావడంతో అధికారం పార్టీ నాయకులు ఈ ఫలితాలను జీర్ణించుకోలేకపోతున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో కేవలం 34 మెజార్టీతో బిజెపి అభ్యర్థి ఆచారి పై గెలుపొందిన జైపాల్ యాదవ్ ఆ తర్వాత నియోజకవర్గ అభివృద్ధితోపాటు నాయకులను కార్యకర్తలను పట్టించుకోలేదు. దీంతో కార్యకర్తలు నాయకులు ఆయనకు దూరమవుతూ వచ్చారు. ఎవరు ఎక్కడ పోయినా పర్వాలేదు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల నన్ను గెలిపిస్తాయి అనే ధీమాతో జైపాల్ యాదవ్ ముందుకు సాగారు. నియోజవర్గంలో ఒకరిద్దరికే అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేయడంతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఈ ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి చిత్తుగా ఓడించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునిసిపాలిటీ చెందిన అధికార పార్టీ ముఖ్య నాయకుడు ఎవరు ఓవర్ యాక్షన్ చేయడం వల్ల అధికార పార్టీకి ఎన్నికలలో ఆశించిన స్థాయిలో ఓట్లు పడలేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు బిజెపి అభ్యర్థి ఆచారితో కుమ్మక్కై ఆ పార్టీకి ఓట్లు వేయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ మూడో స్థానానికి పరిమితం కావడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరుతుంది. టిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ఓటమి భయంతో ఎన్నికలకు రెండు రోజుల ముందే చేతులు ఎత్తేసారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఎన్నికలతో జైపాల్ యాదవ్ పని అయిపోయిందని అధికార పార్టీ నాయకుల బాహాటంగా మాట్లాడుకుంటున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త వ్యక్తి ఎన్నికల బరిలో ఉంటారని భయపడుతున్నారు. ప్రస్తుతం కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులలో గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ పార్టీలో ముందు ముందు ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో వేచి చూడాలి.

అంబేద్కర్ అందరివాడు

నవతెలంగాణ - కందనూలు

భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నాగర్ కర్నూల్- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సత్తి నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ అనే మహనీయుడు లేకపోతే భారతదేశానికి ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపే ఉండేదికాదని అన్నారు. అన్నీ వర్గాల ప్రజలు ఈ దేశంలో సుభిక్షంగా జీవిస్తున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ ,జిల్లా జనరల్ సెక్రెటరీ గాజుల భాస్కర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కునా నిరంజన్ ఆలూరి కర్ణ కుమార్, చంటి, శివ ,గాజుల రామస్వామి, బీసం జగన్, సుల్తాన్, జెట్టి విష్ణు, కురుమయ్య పాల్గోన్నారు.

వంగూరు : అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండితు రావు ఆధ్వర్యంలో వంగూరు మండల కేంద్రంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి విష్ణు అంతయ్య మల్లేష్ నందు జనార్ధన్, కృష్ణ ,ఎర్రవోలు శ్రీను చెన్నయ్య ,జగన్, మబ్బు మల్లేష్, సురేష్ ,జంగయ్య ,రమేష్ ఉన్నారు.

బల్మూరు : భారత రాజ్యాంగ రక్షణ కోసం మన వంతుగా పాటుపడదామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాలను స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో కూడా అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు.అనంతరం సీపీఐ(ఎం) నాయకులు విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు శంకర్ నాయక్, లాల్ అహ్మద్ ,ఆంజనేయులు, బాలయ్య మాసయ్య, కృష్ణయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చంద్రమౌళి యువజన సంఘం సభ్యులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తున నెలకొల్పి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి సలీం, మధుసూదన్, తారా సింగ్,రాజు, జల్లాపురం సురేందర్‌తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఆశయాలను కొనసాగిద్దామని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళ పల్లి యాదయ్య అన్నారు. బుధవారం అంబేద్కర్67వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అధికారులు అనధికారులు వివిధ పార్టీల నాయకులు తుమ్మ రామకృష్ణ, రాముడు గుగ్గిళ్ళ ప్రకాష్, ఎత్తపు రవి, పాష, శివ అర్జున్, సురేష్ పాల్గొన్నారు.

తాడూర్ : ఘనంగా అంబేద్కర్ వర్ధంతి తాడూరు మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు గడ్డం బంగారయ్య మాట్లాడుతూ అన్నగారిన వర్గాల కోసం తన జీవితాంత బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహా నాయకుడని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం మాసన్న బీసీ నాయకులు చంద మల్లయ్య మాల మహానాడు నాయకులు వెంకటనారాయణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాజు వార్డ్ మెంబర్ శేఖర్ ఎర్రోళ్ల బాలయ్య భీమయ్య పట్టు రాములు చంటి పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద ప్రజల అభ్యున్నతికై అహర్నిశలు కృషిచేసి భారత రాజ్యాంగాన్ని రచించి, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద్వారానే సమాజంలో సమున్నత న్యాయం జరుగుతుందని ఆయన భావించి ఓటు హక్కు కల్పించారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి నరసింహ, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ కరీం, ప్రవీణ్ రావు, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, సాయిరాం రెడ్డి, మేస్త్రి కురుమయ్య పి.సురేష్, ఆదికొమ్ము దానయ్య, మిద్దె రామకృష్ణ, ఆదిరాజు, శ్రీహరి పాల్గొన్నారు.


బల్మూరులో..

అచ్చంపేట రూరల్ : అంబేద్కర్ 67వ వర్ధంతినీ పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అచ్చంపేట అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14 న, భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి, రాజ్యాంగ పితామహుడు అని కూడా పిలువబడే బి ఆర్ అంబేద్కర్ గారు జన్మించారని అన్నారు. బాబాసాహెబ్ అని ముద్దుగా పిలుచుకునే అంబేద్కర్ అంటరానితనం అనే సామాజిక దురాచారాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు దేశవ్యాప్తంగా దళితుల ఆర్థిక మరియు సామాజిక అభ్యున్నతికి కృషి చేశాడని అన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలోని ఏడుగురు సభ్యులలో ఆయన కూడా ఒకరు అని అన్నారు. ఆయన ఆశ సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, ఉప్పునుంతల ఎంపీపీ, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాపురం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోపతయ్య ఏ. కాశన్న యాదవ్, దళిత సంఘం సీనియర్ నాయకులు జిలకర బాలేశ్వరయ్య, బిసముల ఆనంద్ అంతటి మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాసిం, పెబ్బేటి నిరంజన్, కుందా మల్లికార్జున్, స్థానిక నియోజకవర్గ నాయకులు మీసాల విజయ్ పాతుకుల శ్యామ్, మోతే పెంటయ్య మోతే రాజు, మల్లయ్య వెంకటయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు కొంకి విజయ్, మీసాల ప్రభాకర్, మందారి పర్వతాలు, పి. పరమేశ్, వైఎస్ఆర్సిపి నాయకులు కొండూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆరాధ్యుడని ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ కొనియాడ్డారు. మండల కేంద్రం బిజినేపల్లి, పాలెం, ఖానాపూర్, శాయిన్పల్లి, మంగనూర్, వట్టెం, నంది వడ్డెమాన్ తదితర గ్రామాల్లో మంగళవారం అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడారు. సమ సమాజ స్థాపన కోసం బడుగు బలహీన వర్గాలకు సమాజంలో సమాన హక్కులు దక్కేందుకు అవసరమైన రాజ్యాంగ రూపకల్పన చేసిన గొప్ప మార్గదర్శుడని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య నాగరాజు, ఉపసర్పంచులు మిద్దె రాములు, చికొంద్ర రాములు, బత్తుల వెంకటేష్, విల్సన్, నరసింహ, నిరంజన్ యాదవ్, అనిల్ గౌడ్, నాయినోళ్ల నరేందర్ గౌడ్, పరుశరాములు, పులి మల్లేష్, సిద్ధుల శివ, మహేష్, జగన్, రాజు, చిరంజీవి. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : భారత రాజ్యాంగ నిర్మాత.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఊరుకుండ మండల కాంగ్రెస్ సీనియర్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత వర్ధంతిని పురస్కరించుకొని ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ, రమేష్ నాయక్, వెంకటయ్య గౌడ్, శ్రీనివాసులు, గోపి నాయక్, సమ్మీ, మల్లేష్, జంగయ్య, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తగిలి వెంకటస్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పలు సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని భారత రాజ్యాంగాన్ని రచించిన మహెూన్నత వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, డాక్టర్ అంబేద్కర్ ఒక కులానికి ,మతానికి, చెందినవాడు కాదని, ఆయన అందరివాడు అని ఆయన అన్నారు. వార్డు సభ్యులు మల్లేష్ గౌడ్, జంగాల అధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్, గడ్డం యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముష్టిపల్లి గ్రామంలో సామాజిక సంఘ సేవకుడు, రచయిత, కవి, గాయకుడు, డాక్టర్ గాదరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి బహుమతులను అందజేశారు. అదేవిధంగా దేవుని విమలాపూర్ గ్రామంలో బొల్లె విష్ణు, గంటరావుపల్లి గ్రామంలో సర్పంచ్ పగిడాల చిన్నయ్య, దేదినేని పల్లి గ్రామంలో కల్మూరి రాములు, బాచారం గ్రామంలో నిమ్మలమషన్న, రమేష్, ఇదేవిధంగా పలు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

పదర : మండల కేంద్రంలో పరిధిలోని, గ్రామాలల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోపి సింగ్ ,పిఈటి ఆంజనేయులు, ఉపాధ్యాయులు నిరంజన్, జయపాల్, పుల్లయ్య శ్రీను, శివానంద చారి, నానకమ్మ బిక్కు రాథోడ్, లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


కోడేరులో..


కొల్లాపూర్‌లో..


కందనూలులో..


పెద్దకొత్తపల్లిలో..


తాడురులో..


తెలకపల్లిలో..


ఊరుకొండలో..

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్ రెడ్డిని గద్వాల కాంగ్రెస్ నాయకురాలు సరితా తిరుపతయ్య దంపతులు హైదరాబాదులో కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా, బొకేలతో ఆయన్ని సన్మానించారు. కార్యక్రమంలో బండ్ల సోదరులు చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల ప్రాంతంలో కృష్ణమూర్తి, అమరావతి కృష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు.. సిద్ధంగా ఉండాలి

– రాష్ట్ర ముఖ్య అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్



నవ తెలంగాణ – జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అంతా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ వివిధ జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్‌లను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదనపు సీఈవో లోకేష్ కుమార్ గూగుల్ మీట్‌లో వివిధ జిల్లాల రెవెన్యూ కలెక్టర్‌లు, సిబ్బందితో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడం పట్ల అభినందించారు. అలాగే వివిధ జిల్లాల్లో ఎంత మేరకు ఈవీఎం, వీవీ ప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయి.. ఇంకా ఎన్ని అవసరం పడుతాయో తెలియజేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ నిర్వహణ ధృవపత్రం, సీ కేటగిరీ మెటీరియల్స్, రీకాన్సిలేషన్ రిపోర్ట్, ఎఫ్ ఎల్ సీ(ఫస్ట్ లెవల్ చెకింగ్) లపై జోగుళాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాల్లో మిగిలి ఉన్న ఈవీఎమ్స్, వీవీప్యాట్ ల వివరాలు అందజేయాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అడిగిన అన్ని వివరాలతో టెక్నికల్ బృందం, సీ సెక్షన్ అధికారులు త్వరలో అందజేస్తారని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన విధంగానే రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అంతా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో చైతన్య భరత్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

- మండల అభివృద్ధి అధికారి రమణరావు



ఉండవల్లి : మొక్కలను సంరక్షించాలని మండల అభివృద్ధి అధికారి రమణ రావు అన్నారు. బుధవారం మండలపరిధిలోని కొర్రపాడు, చంద్రశేఖర్ నగర్ గ్రామాలలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. అక్కడ నా స్టైల్ లోని ప్యాకెట్ల ఫిల్లింగ్ విధానాన్ని పరిశీలించి సారవంతమైన మట్టిని ఇసుక మిశ్రమ ఎరువుతో ప్యాకెట్లను నింపి అందులో విత్తనాలు వేసి మొక్కలు పెంచేందుకు తోడ్పడాలని కోరారు. నర్సరీలోనూ మొక్కలు పెంచేందుకు స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పచ్చదనం కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు.. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సూచించారు. జీవ అమృత ఎరువుని ఉపయోగించుకొని ప్యాకెట్లలో నింపి తీసుకొచ్చిన విత్తనాలను అందులో వేసి నర్సరీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రోజువారీగా ఏ విధంగా పనులు జరుగుతున్నాయని విషయాన్ని నర్సరీలో రిజిస్టర్‌లో తప్పకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలతో కూడిన రికార్డు ఉండాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు ఉపాధిపనులు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బతుకులు దుర్భరం..

- అందని వేతనాలు
- ఆందోళనలో గ్రామ సహాయకులు
- అధికారులు స్పందించి.. వేతనాలు చెల్లించాలని

ఉండవల్లి : రెక్క ఆడితేనే డొక్కనుండే గ్రామ సహాయకుల జీవనం దుర్భరంగా మారి ఎటూ కాని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సహాయకులను రాష్ట్ర మొత్తం మీద బదిలీలు చేపట్టి.. ఖాళీలు ఉన్నచోట పంపించి బాధ్యతలు చేపట్టాలని ఆంక్షలు విధించింది. అయినప్పటికీ విధులు నిర్వహిస్తున్న నాలుగు నెలల నుంచి జీతాలు అందకా కుటుంబాలు పస్తులతో కాలం వెళ్లిస్తున్నామని గ్రామ సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్నామని వారు పేర్కొంటున్నారు. రాష్ట్ర మొత్తంగా 24 వేల మంది ఉన్నారని తెలుస్తోంది. జీతాలు లేక దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుటాన్ దొడ్డిలో గ్రామ సహాయకులుగా హుస్సేన్ విధులు నిర్వహిస్తుండగా బదిలీపై మనపాడు బీసీ బాలికల హాస్టల్కి వాచ్మెన్ గా వచ్చారు. తన స్వగ్రామం నుంచి రావడానికి ద్విచక్ర వాహనంపై రోజుకు వంద రూపాయల పెట్రోల్ పోసుకొని అదనపు చార్జీలతో రూ.200 ఖర్చు అవుతుందని పేర్కొంటున్నారు. అప్పులు తెచ్చుకొని బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొరిపాడు గ్రామం నుంచి మద్దిలేటి మానవపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల అటెండర్‌గా పనిచేస్తున్నా నిత్యం రావడానికి రోజుకు 200 రూపాయలు ఖర్చు అవుతుందని, జీతాలు రాగా కుటుంబ పోషణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా అనేకమంది రాష్ట్రం మొత్తం మీద గ్రామ సహాయకులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని మూడు నెలలు ధర్నా చేసిన అధికారులు జీతాలు కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారని వాపోయారు. ఏడు నెలల నుంచి ఒక పైసా లేకుండా పనిచేస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా తమకు జీతాలు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

పూటగడవడం కష్టంగా మారింది..



వేతనాలు అందక పూటగడవడం కష్టంగా మారింది. నా స్వగ్రామం పుటాన్ దొడ్డి ఇటిక్యాల మండలం గ్రామం నుంచి రావడానికి దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉన్నది. ద్విచక్ర వాహనంపై రోజు వస్తున్న. మానవపాడు లోని బీసీ బాలికల హాస్టల్ లో వాచ్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

–హుస్సేన్,గ్రామ సహాయకుడు.

జీతాలు చెల్లించాలి..



కొర్రపాడు గ్రామం మానపాడు మండలం స్వస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు అటెండర్‌గా పనిచేస్తున్న. నిత్యం రావడానికి రూ. 200 రూపాయలు ఖర్చు అవుతుంది. నాలుగు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బం దులు పడాల్సి వస్తుంది. వెంటనే జీతాలు చెల్లించాలి.

– మద్దిలేటి,గ్రామ సహాయకులు.

బడుగు, బలహీన వర్గాల ..
ఆశాజ్యోతి బీ.ఆర్ అంబేద్కర్

- అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఉండవల్లి : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని పుల్ గ్రామంలో అల్లంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలు అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలకు అను గుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.ఆర్థికఅసమానతలు రూపుమాపేందుకు , అన్ని వర్గాల్లోని పేదలను బలోపేతం చేసేందుకు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

ధరూర్ : డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని,బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహా నేతగా.. ప్రపంచానికే వెలుగులు నింపి, భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేశారని పేర్కొన్నారు. అంటరాని తనంపై అలుపెరుగని పోరాటం చేసిన అంబేద్కర్ కృషిని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లావన్న, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు,రంగస్వామి, ఓయూ నాయకులు నాగేష్‌యాదవ్, రాము, భరోసా అంజి తిప్పన్న, సురేష్,ప్రేమ్ రాజ్, లక్ష్మన్న,గజేంద్ర పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ వర్ధంతి సంద ర్భంగా గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజికంగా ఎంతో కృషి వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, నాయకులు సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్,మాజీ మార్కెట్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కౌన్సిలర్ ఇషాక్ గారు, కౌన్సిలర్ శరద సురేష్, మాజీ కౌన్సిలర్లు తుమ్మల నరసింహ,నాగేందర్ యాదవ్, ఎలప్ప, తిమ్మన్న పులిపాటి వెంకటేష్,మాజీ సర్పంచ్ పూడూర్ ఈశ్వర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, వెంకటస్వామి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మరియు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమల్, గద్వాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి నందు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు కిఫాయత్, ఇమ్మానేయిల్, ఆనంద్ గౌడ్, తిమోతి, ఇలియాస్, ధరూర్ రవి, ఆనంద్, పెద్దపల్లి రాజశేఖరరెడ్డి, గంజిపేట రాము, జాంగీర్, ముక్రం, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కృష్ణయ్య గౌడ్, శ్రీకా ంత్ రెడ్డి,,ఎకే,వెంకటన్న,కరాటే స్వత్యం, మాల శ్రీనివాసులు, పెద్దొడ్డి రామకృష్ణ, బోయ శ్రీను, కృష్ణమూర్తి, కుంటరవి, నవీన్, సామి తదితరులు పాల్గొన్నారు.

గట్టు : బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల అధ్వర్యంలో బుధవారం మండలకే ంద్రం లోని బస్టాండులో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారిన, సీఐటీయూ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మద, బలరాముడు , వెంకటేష్ , జయన్న , అంజలి , సంధ్య దేవి, సరోజ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సంజీవ నాయుడు, ఉపాధ్యక్షురాలు కామాక్షిసభ్యులు ప్రశాంత్,శీను, మల్లికార్జున, హనుమంతరావు, మహేష్, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ : డాక్టర్ బీ.ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని అయిజ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకులు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు రాజు, బీఎస్పీ సీనియర్ నాయ కులు స్వామి దాస్, టౌన్ నాయకుల హనుమన్న, ఆటో ఇజ్రాయిల్, చిన్న జేమ్స్, మీడియా ఇన్‌చార్జీ ధను పాల్గొన్నారు.

మాలమహానాడు ఆధ్వర్యంలో..

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐజ మండల తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో.. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర మాల మహానాడు సలహాదారుడు మాల మల్లికార్జున్, టీచర్ రామాంజనేయులు, నవతెలంగాణ రిపోర్టర్ శ్రీకాంత్, మహేంద్ర జనం సాక్షిరిపోర్టర్ నరసింహులు, పరమేష్ ,ప్రవీణ్ ,రవి, పర్శ లక్ష్మన్న, నితిన్, సందీప్,మాల పేట కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురంరాముడు ఆధ్వ ర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ,ఉపసర్పంచులు , వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ధరూర్‌లో..


అయిజలో..



ధరూర్‌లో..


అలంపూర్‌లో..


అయిజలో..


ఉండవల్లిలో..


అయిజలో..


గట్టులో..

అసౌకర్యాలకు నిలయంగా.. ఆర్టీసీ బస్టాండ్

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రూ. 4కోట్ల వ్యయంతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ లో పనులు అసంపూర్తిగానే మిగిలాయి. బస్టాండ్ ప్లాట్ఫారం సగం వరకే నిర్మించి వదిలేయడంతో బస్సులు రివర్స్ తిప్పుకునేందుకు డ్రైవర్లు పడే అవస్థలు అన్ని ఇన్ని కావు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణలో నిర్మించిన దుకాణ సముదాయాలు సైతం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. టెండర్లు కూడా వేయలేదు. కనీసం ప్రయాణికులు దాహార్తి తీర్చుకునేందుకు గుక్కెడు మంచినీళ్ల సౌకర్యం కూడా బస్టాండ్ లో లేకపోవడంతో ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ఇకపోతే బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్లు, మూత్రశాలల్లో సైతం శుచి శుభ్రత పాటించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బస్టాండ్‌లో ప్రయాణికులు వీక్షించేందుకు కనీసం టీవీలు సైతం ఇక్కడ ఏర్పాటు చేయడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్లాట్ ఫారం నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



గ్రామ ముఖద్వారం ప్రారంభం



మరికల్: మరికల్ మండలం తీలేరు గ్రామ స్టేజి వద్ద నూతనంగా నిర్మించిన గ్రామ ముఖద్వారాన్ని డీసీసీ అధ్యక్షులు కొల్లికుదురు ప్రశాంత్ కుమార్‌రెడ్డి బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూ జలు చేశారు. ఈ సందర్భంగా కే ప్రశాంత్ కుమార్‌రెడ్డి మాట్లా డుతూ తన సొంత ఖర్చులతో గ్రామ ముఖద్వారాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేవతమ్మ ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు అర్చన, దీపికా రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ సునీత, ఉపసర్పంచ్ బజరప్ప, గ్రామ నాయ కులు కుమ్మరి రాజు, పటేల్ శివరాములు, ప్రభాకర్, వెంక టర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రవికుమార్, సలీం, కుర్మన్నగౌడ్, వెంకటేష్, పటేల్‌శ్రీనివాసులు, ఆంజనే యులు, నవీన్ కుమార్, సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : ఎంపీడీఓ



వీపనగండ్ల : మండలంలోని గోపాల్ దిన్నె గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో కథలప్ప బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులనుంచి మంజూరైన భవన నిర్మాణ పనులను భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సర్పంచ్ విజయ్ కుమార్ కు ఎంపీడీవో ఆదేశించారు. అదేవిధంగా గ్రామ రోడ్డు వెంబడి ఎండిపోయిన మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు నాటించారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా మొక్కలను సంరక్షించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను .. సద్వినియోగం చేసుకోండి



నారాయణపేట టౌన్ : జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను సారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తేదీ 30 డిసెంబర్ 2023 శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నారాయణపేట జిల్లా కోర్టు, జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ కోస్గి ఆవరణలలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరై తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ - న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు వివిధ తేదీలలో న్యాయమూర్తులతో, పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో, కోర్టు కానిస్టేబుల్స్ తో వేరు వేరు సమావేశాలు ఏర్పాటు చేసి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాజీ పడదగు కేసులలోని కక్షి దారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవా అని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాజీపడదగు పెండింగ్ కేసులను పరిష్కరించుటకు తగినన్ని బెంచీలను ఏర్పాటు చేసి, కక్షిదారుల సమయం వృధా కాకుండా, ఎటువంటి నిరుత్సాహానికి గురికాకుండా, వీలైనంత త్వరలో కేసు పరిష్కరించబడేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ప్రతీ ఒక్కరు తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైనా, సందేహాలకైనా, ఏదేని న్యాయ సహాయం కోసమైనా న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని అన్నారు. లోక్ అదాలత్ పట్ల మరింత సమాచారం కోసం 08506281129 నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై .. అవగాహన కలిగి ఉండాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా పరిధిలోని ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా నెలలో మొదటి బుధవారం సైబర్ నేరాలపై గ్రామా లలో ప్రజలకు, పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థులకు, కాలనీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 నంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలు మీకు గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొం దారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తులు దొరుకుతున్నాయని ఇలా మోసాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫోన్ కాల్స్ వచ్చినచో వాటికి జవాబు చెప్పరాదని అవి సైబర్ నేరాలకు సంబంధించిన ఫోన్లు అని గుర్తించాలని అన్నారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ళ గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నెంబ ర్లను ఉంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా మిమ్మల్ని మెసేజ్, ఫోన్ కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్ళు సైబర్ నేరాలుగా గుర్తించండి బ్యాంకు వారు ఏ కస్టమర్ కేర్ సంస్థ వారైనా మీ బ్యాంకు వివరాలు, ఓటీపీని అడగరని తెలి పారు. మీకు తెలియని వ్యక్తులు కాల్ చేసి మీ ఫోన్‌లో లింకు ద్వారా కానీ మీ బ్యాంకు ఖాతా వివరాలను అడిగితే వాళ్లు ఆన్లైన్ మోసాలని గుర్తించాలని అన్నారు. జిల్లా పరిధిలో ప్రజలకు , విద్యార్థులకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930 నెంబరుకు వెంటనే డయల్ చేయాలని, లేనిచో 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

మరికల్ : మరికల్ మండలంలోని ఎలిగెండ్ల గ్రామంలో బుధవారం గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జయసింహ గౌడ్ మృతి చెందాడు. నిరుపేద పేద కుటుంబం కావడం చేత వీరికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మరికల్ పట్టణానికి చెందిన సూర్యచంద్ర ఫౌండేషన్ ద్వారా ఎస్. సూర్యమోహన్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయం జయ సింహ గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరితేజ, మండల అధ్యక్షులు వీరన్న, గొల్ల కృష్ణయ్య , యువకమండలి మండలి ఆంజ నేయులు, శ్రీకాంత్ రెడ్డి, జె మల్లయ్య, హరీష్ కుమార్, రామకృష్ణ, రాఘవేందర్, జంగిడి రవి, శ్రీకాంత్ రెడ్డి, యువకమండలి ఆంజనేయులు, పల్లె గడ్డ మలే శ్రీరాములు, మొగిలయ్య, జె మల్లయ్య, కే మహేష్‌సత్యన్నా, పోలేమోని.రామకృష్ణ, జంగిడి ఆంజనే యులు ,పీ. రాఘవేందర్, కాటేకొండ, ఆంజనేయులు, వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు,వార్డ్ మెంబర్‌రామలింగప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళి

నారాయణపేటటౌన్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నారాయణపేట మండలం జాజాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బిజీ కనకప్ప మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబే ద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేదర్ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానో



పాధ్యాయులు నాగభూషణం గౌడ్, శోభారాణి, విజయ కుమార్ ,హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్, మధుసూదన్ , నిర్మల ,శిరీష , కురుమయ్య, విశ్వనాథ్ రెడ్డి , సాయి కృష్ణ కుమార్, మాణిక్యప్ప, కాశప్ప లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మండల కేంద్రమైన ఉట్కూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, గ్రామ పెద్దలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశ సాధన కోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి రవికుమార్ కుర్షిద్ సాబ్ మోహన్ రెడ్డి కొక్కు శంకర్ లింగం తో పాటు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , స్థానిక ఉప సర్పంచ్ ఇబాదు ల్ రహిమాన్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి , శేఖర్‌రెడ్డి, నాసిర్ ఖాన్ , వెంకటేష్‌గౌడ్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీయూపీఎస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. స్వాతంత్ర్యం అనం తరం మన దేశాన్ని అత్యున్న తంగా నిలుపుటకు ప్రపం చంలోని అనేక దేశాల రాజ్యాం గాలను పరిశోధించి మన దేశాన్ని అటు సామ్యవాద, పెట్టు బడి దారీ వ్యవస్థలకు మధ్యస్తంగా గణతంత్ర దేశంగా రూపొందిం చేందుకు కృషి చేశారన్నారు. రాజ్యాంగ నిర్మా తగా, మొదటి న్యా య శాఖ మంత్రిగా వారి పేరు భారత దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచి పోతుం దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, వెంకటప్ప, సుజాత, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం వద్ద అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే మండలంలోని తీలేరు గ్రామంలో సర్పంచ్ రేవతమ్మ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టెంకాయ కొట్టి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారత స్వాతంత్రం సమర యోధుడు, రాజ్యాంగ నిర్మాత, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహా నేత, అని



ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడువాలని అన్నారు. అలాగేకాంగ్రెస్, ప్రభుత్వ కార్యాలల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సూర్య మోహన్ రెడ్డి, యువక మండలి ఆంజనే యులు, శ్రీకాంత్ రెడ్డి, జె మల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరన్న, గొల్ల కృష్ణయ్య, కే మహేష్, గొల్ల రాజు, వార్డ్ నెంబర్ కే నాగరాజు, జి మల్లేష్, భూ సంరక్షణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామపెద్దలు, మాజీ ఎంపీటీసీ రవి కుమార్, భజరప్ప, కుమ్మరి రాజు, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ సుజాత ,తిమ్మారెడ్డి, ప్రభాకర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన

నర్వ : అసమానతలు లేని సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడుదామని అంబేద్కర్ యువజన సంఘం రాయికోడు గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కొవ్వొత్తులు వెలిగించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే అంబేద్కర్ లక్ష్య సాధన కొరకు పోరాడదామన్నారు.కొందరు ప్రజా నాయకులు అంబేద్కర్ మాకు స్ఫూర్తి అని చెబుతూనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూలదోచే కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుశీల శ్రీనివాసులు,ఉప సర్పంచ్ సాయన్న గౌడు, టీఆర్ఎస్ నాయకులు కే ఎన్ స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం నారాయణరెడ్డి,డీ. రాములు, ఎన్ వెంకటేష్,ఎం సత్య రెడ్డి,మన్సూర్ పాషా, బీఎస్పీ మాజీ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాసులు, పీ. ఆనంద్, యూ. రవికుమార్, కానిస్టేబుల్ అంజి, పీ. రవికుమార్, జి బాలప్ప, నవ్వ వెంకటయ్య, కందుకూరి మన్యం,సోలా వెంకటయ్య, హనుమంతు, కే నారాయణ గౌడ్,చెన్నప్ప, పీ. భీమేష్, అజయ్, సోను, కే అనిల్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

వీపనగండ్ల. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో కథలప్ప పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, ఉపాధి సిబ్బందికి 2023, 24 ఆర్థిక సంవత్సరంలో నర్సరీ లో చేపట్టే పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ దిన్నె గ్రామ సర్పంచ్, విజయ్ కుమార్, ఏపీవో శేఖర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ అమీర్, కార్యదర్శులు నరేష్, కురుమయ్య, రాజు నాయక్, బాల శేషు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి..



వెల్దండ : మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముది రాజ్‌కి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య ముదిరాజ్ బుధవారం కోరారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు అధికంగా ఉన్న సామాజిక వర్గమని , ముదిరాజు లలో గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని అన్నారు. పెద్దలు ఆలోచించి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరారు.

సీసీ రోడ్లు వేయకుండా మెటేరియల్ తరలించొద్దు : గ్రామస్తులు

బిజినేపల్లి : గత ప్రభుత్వ హయంలో మంజూరైన సీసీ రోడ్డు పనులు చేపట్టేందుకు అవసరమైన మెటేరియల్ డంపు చేసిన కాంట్రాక్టర్ ప్రభుత్వం మారడంతో బిల్లులు రావేమోనన్న అనుమానంతో సిమెంట్ తరలిస్తుండగా కాలనీ వాసులు అందోళన చేపట్టి అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని లింగమయ్య కాలనీలో ఎన్నికల ముందు మంజూరైన అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి సీసీ రోడ్డు పనులు మొదలు పెట్టేలోపే ఎన్నికల కోడ్ రావడంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి.



ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకంగా రావడంతో వచ్చే కొత్త ప్రభుత్వం పాత పనులకు బిల్లులు ఇస్తుందో లేదోనన్న భయంతో కాంట్రాక్టర్ డంప్ చేసిన మెటీరియల్ను తరలించేందుకు వాహనాలతో రావడంతో కాలనీవా సులు అడ్డుకున్నారయిా ఈ విషయం తెలిసిన గ్రామ ఎంపీటీసీ మంగి విజయ్, మాజీ ఉపసర్పంచ్ గంగనమోని కురుమయ్యలు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడగా వారం పది రోజుల తర్వాత పనులు చేపట్టాలని సూచి చినట్లు చెప్పడంతో కాలనీవాసులు శాంతించారు.

పెళ్లికి 50 కిలోల బియ్యం అందజేత

వెల్దండ : వెల్దండ మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన దొబ్బల అంజయ్య కుమార్తె దొబ్బల అఖిల పెళ్లికి బుధవారం ఎంపీటీసీ మోతిలాల్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దొబ్బల వెంకటయ్య ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. పెళ్లికి తన వంతుగా సహకారం అందిస్తున్నామని ఎంపీటీసీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆలయానికి రూ .25 వేల విరాళం..



వెల్దండ : ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవసంకల్పమని జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగి కోటి చింతల పురుషోత్తం రావు అన్నారు. బుధవారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళంగా తన తల్లి రఘునందనా దేవి చేతుల మీదుగా రూ .25116 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మడ్డి అంజయ్య గౌడ్ , సాయిల్ గౌడు, నాగేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ : వెల్దండ మండలం కొట్ర గ్రామంలో మంగళవారం మృతి చెందిన నకినమోని లక్ష్మమ్మ కుటుంబాన్ని బుధవారం కొట్ర బీజేపీ నాయకులు జూలూరి బాలస్వామి అధ్వర్యంలో పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ. 5 వేలు ఆర్థిక సాయం అంజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాలస్వామి, కృష్ణ, వెంకట్ నారాయణ, శ్రీశైలం, యాదయ్య, రాములు పాల్గొన్నారు.